



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
డిసెంబరు 11, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

- అసెంబ్లింగ్, టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు చేయండి
- గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌కు లోకేశ్ విజ్ఞప్తి
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్ పనులపై చర్చ
- అమెరికాలో ఐటీ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో భేటీ
- ఏపీలో ఏటీఎంపీ యూనిట్ ఏర్పాటు చేయండి
- ఇంటెల్ ఐటీ సీటీవో శేష కృష్ణపురతో భేటీలో లోకేశ్
- లోకేశ్ ప్రతిపాదనలకు టెక్ దిగ్గజాల సానుకూలత
- శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియా కౌన్సిల్ భేటీలో లోకేశ్

# స్టార్టప్‌లకు రూ.1000 కోట్లు...

- తెలంగాణ స్టార్టప్‌ల కోసం రూ.1000 కోట్ల నిధి ఏర్పాటు
- హైదరాబాద్ టీ-హబ్‌లో 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్ ప్రారంభం
- రాష్ట్రంలో 100 యూనికార్న్ కంపెనీలు రావాలన్నదే లక్ష్యమన్న సీఎం రేవంత్
- స్టార్టప్‌లకు అండగా తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్త ప్రణాళిక
- ప్రొడక్ట్ ఆధారిత స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలని సీఎం సూచన

2లో






## సంస్కరణలకు అత్యంత ప్రాధాన్యం

- ప్రధాని, సీఎం నేతృత్వంలో మార్పు.. ప్రజల సంతోషమే ముఖ్యం
- ఉద్యోగులకు పదోన్నతులిచ్చాం.. ఆ మేరకు ఫలితాలూ రావాలి
- వైసీపీ హయాంలో పదోన్నతులు, బదిలీలకూ బేరం పెట్టారు
- ఆర్థికం గాడినపడితే అన్నీ చేస్తాం.. ఉద్యోగినులను వేధించొద్దు
- పంచాయతీరాజ్ 'మాటామంతి'లో డిప్యూటీ సీఎం పవన్

అమరావతి పట్టణాలు, నగరాల్లో అందుతున్న స్థాయిలో అన్ని సేవలూ గ్రామీణ ప్రజలకు చేరువ కావాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. బుధవారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో



## వివేకా హత్య కేసు.. సీబీఐ కోర్టు సంచలన తీర్పు

- వివేకా హత్య కేసులో లోతైన దర్యాప్తు పిటిషన్‌పై తీర్పు వెల్లడించిన సీబీఐ కోర్టు
- సునీత పిటిషన్‌ను షరతులతో అనుమతించిన సీబీఐ కోర్టు
- సునీత వాదనలతో ఏకీభవించిన సీబీఐ కోర్టు
- కేసులో తదుపరి దర్యాప్తు చేయాలని సీబీఐకి కోర్టు ఆదేశం
- లోతైన దర్యాప్తునకు కోర్టు ఆదేశిస్తే విచారణ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని గతంలో కోర్టుకు తెలిపిన సీబీఐ
- ఈ కేసులో కాల్ రికార్డుల ఆధారంగా దర్యాప్తు చేయాలని ఆదేశం.

10లో

# సంక్షేమం, అభివృద్ధి.. రెండూ జరగాల్సిందే



- ఆయా శాఖల పని తీరుపై సుదీర్ఘ సమీక్ష
- ప్రోగ్రెస్ రిపోర్ట్, 'సంతృప్తి' శాతాలతో ప్రజెంటేషన్
- నిర్దిష్ట లక్ష్యాలు విధిస్తూ ఆదేశాలు
- తగిన విధంగా ఆర్థిక వనరుల సమీకరణ
- 3 నెలల్లో ప్రజల్లో సంతృప్తి 80 శాతం కావాలి
- 15 రోజుల్లో ఫైలు క్లియర్ చేయాల్సిందే
- మంత్రులు, కార్యదర్శులు ప్రజల్లోకి వెళ్లాలి
- జనవరి 15 నుంచి ఫైళ్లన్నీ ఆన్‌లైన్‌లోనే

వృద్ధి రేటు నుంచి ప్రజల్లో సంతృప్తి దాకా... ఆన్‌లైన్‌లోనే సేవల నుంచి పెండింగ్ ఫైల్స్ దాకా... కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల నుంచి ఆయా శాఖల్లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం దాకా... అనేక అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. బుధవారం సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులు, విభాగాల అధిపతులతో మూడుగంటలకుపైగా సమావేశమయ్యారు. 'మినీ కలెక్టర్ల సదస్సు' తరహాలో జరిగిన ఈ భేటీలో ఆయా శాఖలపై తన అభిప్రాయాలను సూటిగా చెబుతూ... స్పష్టమైన సూచనలు, ఆదేశాలు జారీ

- మిగతా 2వ పేజీలో



## చొరబాటుదారుల ఓట్ల కోసమే!

- అందుకే ప్రతిపక్షాలు ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్నాయి
- అక్రమంగా వలస వచ్చినవారికి ఓటు హక్కు ఇవ్వాలా?
- విపక్షాలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆగ్రహం
- ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో ప్రత్యేక చర్చ



## మోడీ-రాహుల్‌గాంధీ భేటీ

- చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషన్ నియామకంపై చర్చ
- సెలక్షన్ తర్వాత ఆమోద ముద్ర వేయనున్న రాష్ట్రపతి

## తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం..

- తొలి విడత పంచాయతీ ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు చేశాం
- 99శాతం ఓటర్ స్లిప్స్ పంపిణీ చేశాం
- సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించాం
- నిన్న సాయంత్రం నుంచి లిక్కర్ షాపులను మూసివేశాం : రాణి కుముదిని



## దేవుళ్ల మీద ఒట్టేసి కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేశారు

- సిరిసిల్లలో కేటీఆర్ పర్యటన
- రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు
- రుణమాఫీ, ఉద్యోగాల హామీలపై ప్రశ్నలు
- ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ బాండ్లు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని, అందుకోసం అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని వారు ఎదురుచూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. బుధవారం సిరిసిల్లలో పర్యటించిన కేటీఆర్, అక్కడ నిర్వహించిన ఆటో డ్రైవర్లకు ఆత్మీయ భరోసా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా

# మోడీ–రాహుల్‌గాంధీ భేటీ..

ప్రధాని మోడీ–ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార కమిషన్‌లో ఖాళీగా ఉన్న ఎనిమిది పోస్టుల భర్తీ కోసం ఇరువురు నేతలు భేటీ అయ్యారు. ఇద్దరి సమావేశంలో ఎనిమిది స్థానాల భర్తీపై నిర్ణయం తీసుకోనున్నారు. ప్రధానమంత్రి నేతృత్వంలోని ప్యానెల్ అత్యున్నత పదవులకు అధికారులను ఎంపిక చేయనుందని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ నేపథ్యంలో ప్యానెల్ సమావేశం అయింది. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 12 (3) ప్రకారం ప్రధాన సమాచార కమిషనర్, సమాచార కమిషనర్ల నియామకానికి పేర్లను ఎంపిక చేసి ప్యానెల్‌కు ప్రధాని మోడీ అధ్యక్షత వహిస్తారు. ఇతర సభ్యుల్లో ప్రతిపక్ష నాయకుడు, ప్రధానమంత్రి నామినేట్ చేసిన కేంద్ర మంత్రి ఉంటారు. హీరాలాల్ సమారియా చివరి ప్రధాన సమాచార కమిషనర్. 65 ఏళ్లు నిండిన తర్వాత సెప్టెంబర్ 13న పదవీవిరమణ చేశారు. మే 21న ఇచ్చిన ప్రకటనకు ప్రతిస్పందనగా చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ పదవికి ఎనభై మూడు దరఖాస్తులు వచ్చాయని శిక్షణ శాఖ కార్యకర్త కమోడోర్ లోకేష్ బాత్రా (రిటైర్డ్) కు ఆర్టీఐ సమాధానంలో తెలియజేసింది. %జ×జ%లో సమాచార కమిషనర్ల ఖాళీల కోసం 161 దరఖాస్తులు వచ్చాయని ప్రభుత్వం తెలిపింది.

**సమాచార కమిషనర్లను ఎలా నియమిస్తారు**

ప్రధాన సమాచార కమిషనర్ నియామకం కోసం ఆసక్తిగల వ్యక్తుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించడానికి వార్తాపత్రికల్లో.. వెబ్‌సైట్ ద్వారా ప్రకటనలను జారీ చేస్తారు. ఈ పేర్లను శాఖ పట్టికలో ఉంచి.. కేబినెట్ కార్యదర్శి అధ్యక్షతన ఉన్న శోధన కమిటీకి పంపుతుంది. షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులు, వారి దరఖాస్తులను ప్రధానమంత్రి, ఇతర సభ్యుల నేతృత్వంలోని కమిటీకి పంపుతారు. ప్రధాన సమాచార కమిషనర్‌ను ఎంపిక చేసిన తర్వాత.. అధికారికంగా రాష్ట్రపతి నియమిస్తారు.

# మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

అమరావతి: రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సా?ధించేందుకు, టెక్నాలజీ పరంగా ఏపీని ప్రగతి పథంలో నడిపేందుకు మంత్రి లోకేశ్ ప్రపంచ దిగ్గజ టెక్ కంపెనీల ముఖ్య ప్రతినిధులతో భేటీ అయ్యారు. అమెరికా, కెనడా పర్యటనలో ఉన్న ఆయన బుధవారం.. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌తో పాటు ఇంటెల్, ఎన్‌విడియా, అడోబ్, జూమ్ తదితర సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో సుందర్ పిచాయ్‌తో సుమారు 2 గంటలపాటు భేటీ జరిగింది. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు గూగుల్ ఉన్నతస్థాయి బృందానికి ఈ సందర్భంగా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. విశాఖలో ఏఐ డేటాసెంటర్ ప్రాజెక్టు పనులను ప్రారంభించడంపై చర్చించారు. ఏపీలో రాబోయే డ్రోన్ సిటీ ప్రాజెక్టులో డ్రోన్ అసెంబ్లింగ్, కాలిబ్రేషన్, టెస్టింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేయాలని, విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పొరేషన్ ద్వారా డేటా సెం టర్–సర్వర్ తయారీ ఎకో సిస్టమ్‌ను ప్రోత్సహించాలని సుందర్ పిచాయ్‌కి విజ్ఞప్తి చేశారు. పిచాయ్ మాట్లాడుతూ.. భారత్‌లో క్లౌడ్ రీజియ న్ల విస్తరణతో పాటు 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ యాక్సిలరేటర్' కార్యక్రమం ద్వారా స్టార్టప్‌లకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఏపీ ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు. శాంటాక్లారాలోని ఇంటెల్ సంస్థ కేంద్ర కార్యాలయంలో ఇంటెల్ ఐటీ విభాగం సీటీవో శేష కృష్ణపురతో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో ఇంటెల్ ఉత్పత్తుల కోసం అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్(ఏటీఎంపీ) యూనిట్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఏపీ నెక్స్ట్ జెన్ టెక్నాలజీ నాయకత్వం సాధించే సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. 'ఇంటెల్–అమరావతి ఏఐ రిసెర్చి సెంటర్'ను శ్రీసిటీ ట్రిపుల్ ఐటీ లేదా ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. గేమింగ్, చిప్ డిజైనింగ్, జీపీయూ మాన్యుఫ్యాక్చరింగ్‌లో అంతర్జాతీయస్థాయిలో అగ్రగామి సంస్థ అయిన ఎన్‌విడియా వైస్ ప్రెసిడెంట్ (ఎంటర్‌ప్రైజ్ అండ్ క్లౌడ్ సేల్స్) రాజ్ మిర్‌పూరి తో జరిగిన భేటీలో లోకేశ్ మాట్లాడుతూ.. ఏపీలో ఏఐ నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల బలోపేతానికి సహకారం అందించాలని కోరారు. ఏపీలో ఏఐ నైపుణ్యాలు, రియల్ టైమ్ గవర్నెన్స్ ఏఐ చాట్‌బాట్ వ్యవస్థను ప్రారంభించామని, ప్రభు త్వ అధికారులకు ఏఐ శిక్షణ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. విద్యార్థులు, పరిశోధకులకు క్వాంటమ్ సిమ్యులేటర్లు అందించేందుకు ఏపీ విశ్వవిద్యాలయాలు, ఆర్‌అండ్‌డీ సంస్థలతో పైలట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలన్నారు. భారతదేశంలో డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం ఎన్‌విడియా 850 మిలియన్ డాలర్లకుపైగా నిధులను ప్రకటించిందని, వాటిని ఏపీలోని డీప్‌టెక్ స్టార్టప్‌ల్లో పెట్టుబడులు, మెంటారింగ్ కోసం అనుసంధానించాలని లోకేశ్ కోరారు.

# దేవుళ్ల మీద ఒట్టేసి కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడిన కేటీఆర్ దేవుళ్ల మీద ఒట్టేసి కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలంటే రూ.50 వేల కోట్ల అవసరం ఉంటుందని, అయితే రూ.12 వేల కోట్లతో కేవలం 25 శాతం మంది రైతులకే రుణమాఫీ చేశారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన ప్రశ్నించారు. మా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కూడా నువ్వే ఇచ్చినట్టుగా చెప్పుకుంటావా అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇంకా అబద్ధాలే చెబుతున్నారని విమర్శించారు. 420 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ బాండ్లను కేటీఆర్ పంపిణీ చేశారు. 2023 చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం అప్పగించడంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికలతో ప్రతిపక్షానికి పరిమితమైంది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రెండేళ్లు గడిచినా అమలు కావడం లేదంటూ బీఆర్ఎస్ పార్టీ వరుసగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తూనే ఉంది.

# తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం.




తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు (%=ాం%), 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో ఆబ్జర్వర్లను (మూడు దశల కోసం) నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. మిగతా ఓటర్లు 'టీఎస్ ఈ–పోల్ మొబైల్ యాప్' ద్వారా కూడా తమ ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఓటింగ్ కేంద్రం తెలుసుకునేందుకు అదే యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు 3,214 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా.. 31,428 మందిని బైండోవర్ చేసినట్లు, 902 లైసెన్స్ ఆయుధాల డిపాజిట్, రూ.7.54 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాల స్వాధీనం చేసినట్లు రాణి కుముదిని వెల్లడించారు. నిన్న సాయంత్రం నుంచే మద్యం దుకాణాలు మూసివేశామని ఆమె తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 31 జిల్లాల అధికారులకు మేజిస్ట్రేట్ పవర్స్ ఇచ్చామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం కూడా నిన్న సాయంత్రం 5 గంటలతో ముగిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు.

# స్టార్టప్‌లకు రూ.1000 కోట్లు...

తెలంగాణలోని స్టార్టప్‌లకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహాన్ని ప్రకటించింది. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం రూ.1,000 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ నిధిని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో గూగుల్ వంటి పెద్ద సంస్థలుగా ఎదగాలని ఆయన స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని టీ–హబ్‌లో ఏర్పాటు చేసిన 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో స్టార్టప్‌ల వృద్ధికి అనువైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "1998లో ఇద్దరు స్నేహితులు కాలిఫోర్నియాలోని ఓ గ్యారేజ్‌లో ప్రారంభించిన స్టార్టప్, ఈరోజు ప్రపంచ దిగ్గజం గూగుల్‌గా నిలిచింది. అదే స్ఫూర్తితో మన స్టార్టప్‌లు కూడా ఎదగాలి" అని ఆయన అన్నారు. ప్రొడక్ట్ ఆధారిత, వినూత్నమైన స్టార్టప్‌లపై యువత దృష్టి సారించాలని సీఎం సూచించారు. గూగుల్, యాపిల్, అమెజాన్ వంటి సంస్థలు 20 ఏళ్ల క్రితం చిన్న స్టార్టప్‌లుగా మొదలై ఇప్పుడు బిలియన్ డాలర్ల కంపెనీలుగా మారాయని గుర్తుచేశారు. "హైదరాబాద్ కేవలం స్టార్టప్ హబ్‌గా మిగిలిపోకూడదు. ఇక్కడి నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంలో స్టార్టప్‌లు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఈ హబ్ ఏర్పాటుతో రాష్ట్రంలో ఆవిష్కరణల వాతావరణం మరింత బలపడుతుందని అన్నారు.


# చొరబాటుదారుల ఓట్ల కోసమే!



న్యూఢిల్లీ: దేశంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)పై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కేంద్ర హెూంశాఖ అమిత్ షా కొట్టిపారేశారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన జరిగితే.. తప్పుడు మార్గాల్లో ఎన్నికల్లో నెగ్గే అవకాశం పోతుందని విపక్షాలు ఆందోళన చెందుతున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ వరుస ఓటములకు ఆ పార్టీ నాయకత్వమే తప్ప ఈవీఎంలు లేదా ఓట్ల చోరీ కారణం కాదని తేల్చిచెప్పారు. దేశంలో ఎన్నికల సంస్కరణలపై బుధవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చను అమిత్ షా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం అక్రమ వలసదారులను ఓటర్ల జాబితాలో కొనసాగించడానికే ఎస్ఐఆర్‌ను విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. ఎవరు ఎంతగా వ్యతిరేకించినా, సభ నుంచి ప్రతిపక్షాలు ఎన్నిసార్లు వాకౌట్ చేసినా సరే చొరబాటుదారులను గుర్తించడం, వారి ఓట్లను తొలగించడం, వారిని బయటకు పంపించడం తథ్యమని తేల్చిచెప్పారు. అక్రమంగా మన దేశంలోకి ప్రవేశించినవారికి ఓటు హక్కు ఇవ్వాలనడం న్యా యమేనా? అని ప్రశ్నించారు. చొరబాటుదారులను అధికారికంగా గుర్తించి, ఎన్నికల జాబితాలో చేర్చాలంటూ నిస్సిగ్గుగా వాదిస్తున్నాయంటూ విపక్షాలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. "దేశంలో మూడుసార్లు ఓట్ల చోరీ జరిగింది. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, సోనియా గాంధీ ఓట్ల చోరీకి పాల్పడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ప్రధానమంత్రి కావాలని కోరుతూ 28 మంది ఆయనకు మద్దతిచ్చారు. నెహ్రూకు కేవలం ఇద్దరే మద్దతుగా నిలిచారు. అయినప్పటికీ ఓట్ల చోరీతో నెహ్రూ ప్రధానమంత్రి అయ్యారు. ఇందిరా గాంధీ ఎన్నికను న్యాయస్థానం కొట్టివేసింది.

# సంక్షేమం, అభివృద్ధి.. రెండూ జరగాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)




చేశారు. 'సుస్థిరాభివృద్ధి' లక్ష్యాలను గుర్తు చేస్తూ... ఆయా శాఖల 'ప్రోగ్రెస్' కార్డులను వారి ముందుంచారు. 18 నెలల పాలనలో ఏ శాఖ గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో వివరించారు. ఇక మాన్యువల్ ఫైల్స్ పెట్టడం కుదరదని... జనవరి 15 నుంచి పరిపాలన మొత్తం 'ఆన్‌లైన్'లోనే సాగాలని స్పష్టం చేశారు. జనవరి 15 తర్వాత 'వాట్సాప్ గవర్నెన్స్'లో మొత్తం 1200 సేవలు అందుబాటులోకి తెస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలు వాటిని వినియోగించుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. మంత్రులు, కార్యదర్శులు రోజుల తరబడి ఫైళ్లను పెండింగ్‌లో పెట్టడం కుదరదని... 15 రోజుల్లో 'క్లియర్' కావాలని తేల్చి చెప్పారు. ప్రస్తుతం ప్రజల్లో 69.98 శాతం సంతృప్తి రేటు ఉందని... ఇది మూడు నెలల్లో 80 శాతానికి చేరాలని మంత్రులు, కార్యదర్శులకు లక్ష్యం విధించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద వచ్చిన నిధులు మురిగిపోయేందుకు వీల్లేదని... వాటికి సంబంధించి రాష్ట్ర వాటా నిధులను విడుదల చేసి ఉపయోగించుకోవాలని సీఎం స్పష్టం చేశారు. నిధులు ఖర్చుచేయక పోతే సంబంధిత మంత్రులు, కార్యదర్శులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని హెచ్చరించారు. సంక్షేమంతోపాటు అభివృద్ధి కూడా చేసి చూపిస్తామని ప్రజలకు హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. దీనికి అనుగుణంగా ఆదాయం పెంచుకుని, ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలని ఆర్థిక శాఖకు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అధిక వడ్డీకి అప్పులు తెచ్చిందని... కొన్ని రుణాలను రీషెడ్యూల్ చేసుకోగలిగితే మార్చి నాటికి వెయ్యి కోట్లు ఆదా అవుతుందని అంచనా వేశారు. ఈనెల 17, 18 తేదీల్లో జరిగే కలెక్టర్ల సదస్సులో ఆయా శాఖల లక్ష్యాలు, ప్రగతిపై చంద్రబాబు మరింత స్పష్టమైన, సవివరమైన సూచనలు చేయనున్నారు.

# సంస్కరణలకు అత్యంత ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీరాజ్ ఉద్యోగులతో నిర్వహించిన 'మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ శాఖలో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. ముఖ్యంగా ఎప్పటి నుంచో పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగులకు అత్యంత పారదర్శకంగా పదోన్నతులు కల్పించామన్నారు. "పదోన్నతులతో మీరు ఎంత సంబరపడ్డారో.. మీరు అందించే సేవల ద్వారా ప్రజలు కూడా అంతే ఆనందపడాలి. ప్రజా సేవలో నిష్పక్షపాతంగా, నిబద్ధతతో పనిచేయాలి." అని ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. ఇంజనీరింగ్ విభాగంలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. "పల్లెలు బాగుంటే దేశం బాగుంటుం ది. అందుకే గ్రామాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పంచాయతీరాజ్‌శాఖను తీసుకున్నా. అనుభవం ఉన్న అధికారి పర్యవేక్షణ అవసరమని భావించి శశిభూషణ్‌కుమార్‌ని ముఖ్యకార్యదర్శిగా తీసుకున్నాం. ఉపముఖ్యమంత్రి హెూదాలో సొంత తెలివితేటలు ఎక్కడా వాడలేదు. ఉన్నతాధికారులు చెప్పిన మేరకే సంస్కరణలు తీసుకువచ్చాం." అని పవన్ అన్నారు. శశిభూషణ్‌కుమార్, ఓఎస్డీ వెంకటకృష్ణ, కమిషనర్ కృష్ణతేజ లాంటి నిబద్ధతతో పనిచేసే అధికారులు శాఖలో ఉన్నారు. గత ప్రభుత్వపాలనలో చాలా అంశాల్లో పారదర్శకత లేదన్న విషయాన్ని నా దృష్టికి తెచ్చారు. కనీసం రోడ్లు కూడా వేయలేదు. మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించలేదు. ప్రతి పోస్టుకి, బదిలీకి ఒక రేట్ కార్డు ఉండేది. అలాంటి పరిస్థితులు పోవాలని కోరుకున్నా. సమీక్షల సమయంలో చిన్న చిన్న మార్పులు తీసుకురావడం ద్వారా మంచి ఫలితాలు సాధించాం. 10 వేల మంది పైచిలుకు ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా అన్నీ ఒకేసారి చేయలేం. ప్రధాని మోదీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం. గతంలో జిల్లా పరిషత్ సీఈవో స్థాయిలో పదోన్నతులు తక్కువగా ఉండేవి. ఇప్పుడు తొలిసారి 70 మందికి పదోన్నతులు ఇవ్వబోతున్నాం. పంచాయతీలకు అధికారాలను బదిలీ చేసే ప్రక్రియలో భాగంగా గతంలో ఉన్న 'క్లస్టర్' వ్యవస్థను రద్దు చేశాం. 13,350 గ్రామ పంచాయతీలను స్వతంత్ర పాలనా యూనిట్లుగా మార్చాం. జనాభా ప్రాతిపదికన 4 గ్రేడ్‌లుగా విభజించాం. తద్వారా ప్రజలకు మరింత సులభతర సేవలు అందనున్నాయి. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కలలను సాకారం చేసే దిశగా 10 వేల జనాభా దాటిన



పంచాయతీలను.. 'రూర్బన్ పంచాయతీ'లుగా గుర్తించాం. డిప్యూ టీ ఎంపీడీవో స్థాయి గెజిటెడ్ అధికారిని నియమించి మున్సిపాలిటీలతో సమానంగా అభివృద్ధి చేస్తున్నాం. పూర్తి స్థార ్ఞ సిబ్బందితో ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేశాం. "మహిళా ఉద్యోగులను వేధిస్తే కఠిన చర్య లు తీసుకోవడంతో పాటు ఉద్యోగుల భద్రత, హక్కుల పరిరక్షణను వ్యక్తిగతంగా తీసుకుని ముం దుకువెళ్తాం. విధి నిర్వహణలో చిన్నస్థాయి ఉద్యోగికి ఇబ్బంది వచ్చినా అండగా నిలుస్తాం. మహిళా ఉద్యోగులపై వేధింపులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని ఆదేశించాం. రాజకీయపరమైన దాడులను ఉపేక్షించం.

## కష్టజీవుల , కార్మికుల సమస్యల పరిష్కారకై ప్రజా సంస్కృతిని , కళారూపాలను విస్తృత పరుస్తాం.

**అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జి. నాగయ్య**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై , మనువాద సంస్కృతిపై , కష్టజీవుల , కార్మికుల సమస్యల పరిష్కారంకై ప్రజా సంస్కృతిని , ప్రజా కళలను విస్తృత పరుస్తామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జి. నాగయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక రంగ కార్యకర్తల రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో నాగయ్య పాల్గొని మాట్లాడుతూ నాటి ప్రజా కళలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని కూలీ, భూమి, వివక్షత లాంటి సమస్యల పైన ప్రజలను కదిలించి పోరాటాల్లో ముందు నడిపినాయని అన్నారు. నేటి సమాజంలో నూతన ఆర్థిక విధానాలతో, సనాతన పద్ధతులతో పాలకులు, పెట్టుబడిదారులు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆ మోసాలపై ప్రజలు తిరుగుబాటు చేయకుండా సనాతన ధర్మం పేరుతో అణచివేస్తున్నారని, మభ్యపెడుతున్నారని అన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు



యాదగిరి, జిల్లాలకు సంబంధించిన పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, మల్లేశం, పాండు, ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు పాల్గొన్నారు

## ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామ సేవకురాలిగా పనిచేస్తా

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 10ఒక్కసారి గ్రామంలో గ్రామ ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి అవకాశం ఇస్తే గ్రామ సేవకురాలిగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో బిజెపి బలపరిచిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కొత్త శిరీష ధనరాజ్ గౌడ్ అన్నారు.బుదవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆమె కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఆ పార్టీ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో మహిళలకు 2500 రూపాయలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వృద్ధాప్య పెన్షన్లు 4000 రూపాయలు ఇస్తామని చెప్పి ఎక్కడ ఇచ్చింది లేదన్నారు. నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. ఇక గ్రామపంచాయతీలకు అభివృద్ధి ఎక్కడ ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు ప్రజలు మోసపోవద్దని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్న పరిస్థితులు నేడు అసలు కనిపించడం లేదని గ్రామాలలో ఉండే ప్రజలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా గ్రామంలో ప్రజలు ఆలోచించి గ్రామాలను అభివృద్ధి చేసే వారిని ఎన్నుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి కేవలం బీ ఆర్ఎస్ తోనే సాధ్యమని అన్నారు.సర్పంచ్ గా ఒక్కసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి



చేస్తానని తెలిపారు. కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వారితో పాటు గట్టు రవి, సుంకరి శ్రీను, దేశట్ల మహేష్, దేశట్ల చైతన్య, సిలువేరు రమేష్,పులిగిల్ల శ్రీనివాస్ చారి, సుంకరి హరినాథ్, ముదుగుల శంభయ్య, ఏనుగు నవ్య, మమత, పాక రఘు, పందుల భరత్, పందుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో ఘనంగా విద్యార్థుల విజయ్ దివస్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 10... తెలంగాణ విద్యార్థుల విజయ్ దివస్ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ ప్రాంగణంలో సీపీపీ చైర్ పర్సన్ సోనియా గాంధీ జయంతి వేడుకలు, రక్త దానం కార్యక్రమాన్ని ఉస్మానియా యూనివర్సిటీ మలి దశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రవీందర్ నాయక్, కంచర్ల బద్రి ఈ సందర్భంగా రక్తదానం చేశారు. 60 సంవత్సరాల కల, అమరుల త్యాగాలను గౌరవించి, విద్యార్థుల పోరాటం, కవులు, కళాకారులు, లాయర్లు,డాక్టర్లు, జర్నలిస్టులు, ప్రజాస్వామ్యాదులు, సకల జనుల పోరాటం గుర్తించి 4 కోట్ల ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన మహోన్నతమైన నాయకురాలు, తెలంగాణ రాష్ట్ర ప్రదాత, ఏఐసీసీ అగ్రనేత, సీపీపీ చైర్ పర్సన్ సోనియా గాంధీ కి యావత్ తెలంగాణ ప్రజల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలము, గుర్తింపు కార్డులు, కోటి రూపాయల సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు రవీందర్ నాయక్ కంచర్ల భద్రి, మందాల భాస్కర్, బొమ్మ హనుమంతరావు, కేతూరి వెంకటేష్, గడ్డం శ్రీనివాస్, నిజ్జన రమేష్



ముదిరాజ్,గాదె వెంకట్, సాంబశివుడు గౌడ్, పెంచాల సతీష్, మాలోత్ బాలు నాయక్ దర్శనం జాన్, ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ ప్రఫుల్ రాంరెడ్డి, సలీం పాషా, వేల్పుల సంజయ్, మాసంపల్లి అరుణ్ కుమార్, దోసల శంకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

## వైద్య విధాన పరిషత్ ఉద్యోగులుగా గుర్తించాలి

మిర్యాలగూడ , డిసెంబర్ 10:- (వార్త మిర్రర్)

ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలకమైన సేవలు అందిస్తున్నప్పటికీ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు లేనందువల్ల, నెలనెలా వేతనాలు ఆలస్యం కావడం తో పాటు ఇంకా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నందున, వైద్య విధాన పరిషత్ ను రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు చేసి ట్రెజరీ సాలరీస్ పరిధిలోకి తీసుకురావాలని వైద్య , ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సామూహిక వినతిపత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఉద్యోగులు సూపరింటెండెంట్ డాక్టర్ రంగయ్యకు అందజేశారు.ఐతే గతంలోనే వైద్య విధాన పరిషత్ ఉద్యోగ సంఘాలు అన్నీ కలిసి జెఏసిగా ఏర్పడి చేసిన పోరాటం ఫలితంగా ప్రభుత్వం స్పందించి వైద్య విధాన పరిషత్ ను రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేస్తూ అందుకు అనుగుణంగా ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. ఆ కమిటీ అవసరమైన విధివిధానాలను సూచిస్తూ తన నివేదికను ప్రభుత్వానికి అందించారు. ఏడాది కాలం గడిచినా ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదన్నారు.అందుకోసం ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమ ఆకాంక్షను గుర్తించి వైద్య



విధాన పరిషత్ ను రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు చేసి తమను ట్రెజరీ జీతాల పరిధిలోకి తీసుకురావాలని కోరారు. అలాగే సెకండరీ హెల్త్ సర్వీసెస్ ను బలోపేతం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా, శాస్త్రీయంగా సిబ్బంది సంఖ్యను ప్రతిపాదించాలని కోరారు. ఉద్యోగులు, కార్మికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఒకేరకమైన రెమ్యూనరేషన్ అందజేయాలి

**జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ కు ఆర్.యు.పి.పి వినతి...**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 10గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ఎన్నికల సిబ్బందికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఎన్నికల మరుసటి రోజు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని, అలాగే జిల్లా వ్యాప్తంగా అందరికీ ఒకే విధమైన రెమ్యూనరేషన్ చెల్లించాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ కు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సంఘపక్షాన వినతి పత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వులో ఉన్న పి.ఓ లను అత్యవసర నేపథ్యంలో ఓపివోలుగా నియమించిన వారికి పి ఓ రెమ్యూనరేషన్ అందజేయాలని, ఓటర్లు ఎక్కువగా ఉన్న చోట్ల ఎన్నికల ఓటింగ్, కౌంటింగ్ చాలా ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున ఇంటికి చేరుకోవడం, మరుసటి రోజు పాఠశాలకు వెళ్ళడం చాలా ఇబ్బందులు ఎదురౌతాయని ఈ నేపథ్యంలో ఎన్నికల మరుసటి రోజు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని వేల్పుల స్వామి యాదవ్ కోరారు.



## నీ సేవలు మరువం బిడ్డ ...నిన్ను గెలిపించుకుంటాం.. చేతిలో చెయ్యేసి మాట ఇస్తున్న మహిళలు

**- ప్రచారంలో సిపిఐ, కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధినారాయణపూర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఐ బలపరిచిన, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి గెలిపించాలని ప్రచారంలో ఏ ఎవరి దగ్గరికి వెళ్లిన ఏ మహిళను అడిగిన లింగస్వామి నీ సేవలు మరువం బిడ్డ ...నిన్ను గెలిపించుకుంటాం అని చేతిలో చేయి వేసి చెపుతున్న గ్రామ ప్రజలు నిరుపేద కుటుంబాల్లో ఆపదలో ఇచ్చిన 5000/ వేల రూపాయలను, నిత్యవసర సరుకులు, హాస్పిటల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం, గ్రామానికి అందించిన అంబులెన్స్ సేవలను, వినియోగించుకున్న ప్రతి ఒక్కరూ చేతిలో చేయి వేసి మాట ఇస్తుండడం చూసి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు





## సర్పంచ్ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి.

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : నారాయణపురం బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థిస్తూ. 6 వవార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొని సర్పంచ్ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి క్ర. సంఖ్య 2 కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ,అదేవిధంగా 6 వార్డు అభ్యర్థి చిలువేరు పుష్పలత శంకర్ గారి గ్యాస్ స్టవ్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కొరిన మాజీ గ్రామ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి వారితో పాటు బిఆర్ఎస్, బిజెపి శ్రేణులు,పాల్గొన్నారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో పిసిసి జనరల్ సెక్రెటరీ గోవిందరావు ప్రత్యేక పూజలు

శంకర్‌పల్లి: డిసెంబర్ 10: వార్త మిర్రర్ : శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గోవిందరావు కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి, చైర్మన్ గోపాల్ రెడ్డి, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్, అర్చకులు సాయిశివ వారిని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.



## ప్రాచీన శివాలయంలో పూజలు నిర్వహించి సర్పంచ్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన సిపిఐ, కాంగ్రెస్ నాయకులు

**ఆశీర్వదించండి..పాలకుడిగా కాదు.. సేవకుడిలా పని చేస్తా - ఉప్పల విజయలక్ష్మి - లింగస్వామి**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి, వార్డు సభ్యులు ప్రాచీన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సర్పంచ్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రజలను కలుస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని, ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, వీరమల్ల యాదయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి బచ్చన గొని గాలయ్య యాదవ్, జక్కడి మల్లారెడ్డి, రుద్ర భాస్కర్, వీరమల్ల చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కడి చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,వార్డు సభ్యులు సురపల్లి వెంకటేష్, మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్, ఉప్పల వెంకటేష్, మహిళలు, యువకులు పాల్గొన్నారు




## ఘనంగా ఫిజియోథెరపీ కాలేజ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 10...మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ ఉన్నప్పుడే అనుకున్నది సాధిస్తారని దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ ఫిజియోథెరపి కాలేజీ సెక్రెటరీ లక్ష్మీ సుందరి పేర్కొన్నారు. హైదరాబాద్ ఓయూలో దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ ఫిజియోథెరపి కాలేజీ 22వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ శాంత సిన్హా ముఖ్య అతిథిగా హాజరై 52 మంది విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని, పేదలకు అంకితభావంతో సేవ చేయాలని అధ్యక్షురాలు ఉషాకాంధ విద్యార్థులందరికీ సూచించారు. చైర్మన్ ఐవైఆర్ కృష్ణారావు మాట్లాడుతూ ఇది అత్యుత్తమ కళాశాలలలో ఒకటి అని విద్యార్థులకు గుర్తు చేస్తూ, వారు ఎక్కడికి వెళ్లినా కళాశాల పేరును నిలబెట్టమని ప్రోత్సహించారు.దుర్గాబాయి దేశ్ముఖ్ ఆశయ సాధన దిశగా తాము పనిచేస్తున్నామని ప్రిన్సిపల్ స్రవంతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపి స్టూడెంట్స్ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో డీడీఎంస్ ప్రెసిడెంట్ ఉషా కందా, డి డి సి ఓ పి చైర్మన్ ఐవీఆర్ కృష్ణారావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య తండ సర్పంచ్ ఏకగ్రీవం

### ఏకగ్రీవంగా ఎన్నికైన నేనావత్ కవిత లచ్చిరాం (ఎమ్మెస్సీ కెమిస్ట్రీ బిఈడీ)



దేవరకొండ డిసెంబర్ 10 వార్త మిర్రర్ ::దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సొంత గ్రామమైన సూర్య తండ గ్రామపంచాయతీ సర్పంచి ఏకగ్రీవం అయింది. సూర్య తండా సర్పంచ్ గా నేనావత్ కవిత ఎంఎస్సీ కెమిస్ట్రీ బీఈడీ లచ్చిరాం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గ్రామపంచాయతీ ఎస్టీ మహిళా రిజర్వేషన్ కావడంతో నేనావత్ కవిత నామినేషన్ వేశారు. నేనావత్ కవిత ఏకగ్రీవం కాగా ఉప సర్పంచ్ గా కొర్ర రవీందర్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏకగ్రీవ సర్పంచ్ నేనావత్ కవిత ఎమ్మెస్సీ కెమిస్ట్రీ బీఈడీ లచ్చిరాం మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలు నాయక్ కు సొంత గ్రామానికి సర్పంచ్ గా నియామకం చేయబడడం నాకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో మౌలిక సదుపాయాలు విద్య శానిటేషన్ విద్యుత్తు రోడ్లు మంచినీటి సమస్య తోపాటు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.




## గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించండి

మిర్యాలగూడ, డిసెంబర్ 10:-( వార్త మిర్రర్)ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మాడుగులపల్లి మండలంలోని తోపుచర్ల, సిత్యాతండా, ఆగా మోత్కూర్, చిరుమర్తి గ్రామాలలో పర్యటించి కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు నన్నేబోయిన పార్వతి లింగయ్య యాదవ్, బొడ్డుపల్లి శంకరమ్మ చంద్రశేఖర్, అండేం.రేణుకయాదయ్య ,మోదుగు రజిత లింగారెడ్డి లింగారెడ్డిలను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సీఎం ఎ.రేవంత్రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు అందించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలుపు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్రెడ్డి నాయకులు గడ్డం చంద్రశేఖర్రెడ్డి దామిడి గోపాలకృష్ణా రెడ్డి, మంగ, యాదగిరి, ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి ఉషయ్య లలిత నాగిరెడ్డి, షేక్ ఖలీల్ పాషా పాల్గొన్నారు.

## రాచకొండ పరిధిలో నిషేధాజ్ఞలు

### గ్షమ్ర పంచాయతీ ఎన్నికల సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధి లోని 25 పోలీస్ స్టేషన్ల పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఆంక్షలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 25 పోలింగ్ స్టేషన్ పరిధిలో ఆంక్షలు.. డిసెంబరు 11న యాదగిరి గుట్ట, బొమ్మల రామారం, ఆలేరు, తుర్కపల్లి, ఆలేరు పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలింగ్ స్టేషన్ ల వద్ద,14న భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, రామన్నపేట, వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలింగ్ స్టేషన్ ల వద్ద,17న గుండాల, మోటకొండూరు, చౌటుప్పల్, నారాయణపూర్ మోత్కూర్, అడ్డగూడూరు, కందుకూరు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, మాడ్గుల్, గ్రీన్ ఫార్మా, మాడ్గుల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలింగ్ స్టేషన్ ల వద్ద ఎన్నికల దృష్ట్యా ఆంక్షలు విధిస్తున్నట్టు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 163 (144 సెక్షన్) విధిస్తున్నట్టు వెల్లడించారు. ఓటింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో నలుగురికి మించి గుమిగూడరాదని స్పష్టం చేశారు.

## మాణికేశ్వరీ నగర్ బస్తీని తార్నాక డివిజన్లోనే కొనసాగించాలి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 10 : మాణికేశ్వరీ నగర్ ను తార్నాక డివిజన్లోనే కొనసాగించాలనీ కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి వరికుప్పల రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ డివిజన్ ల పునర్విభజనలో ప్రస్తుతం తార్నాకలో ఉన్న మాణికేశ్వరనగర్ ప్రాంతాన్ని తమ ప్రాంతానికి దూరంగా ఉన్న(రెండు ప్రాంతాల మద్య రైలు పట్టాలు ఉన్నాయి ) సీతాఫల్మండిలో కలుపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎందుకంటే మాణికేశ్వరీ నగర్ రవీంద్రనగర్ తదితర బస్తీలకు సంబంధించి తార్నాక డివిజన్ తో సంబధాలను కల్గి ఉందిని, అన్ని సదుపాయాలు, కార్యాలయాలు జలమండలి కార్యాలయం తార్నాకలో, విద్యుత్ కార్యాలయం, పోలీసు స్టేషన్ తదితర ప్రభుత్వ ఆఫీసులు ఓయూ క్యాంపస్ లో ఉన్నాయని పేర్కొన్నారు.గతంలో మాణికేశ్వరనగర్ ప్రాంతాన్ని ముషీరాబాద్లో కొంత కాలం, తరువాత సీతాఫల్మండిలో కొంత కాలం కలుపడం ద్వారా తమ ప్రాంతం ఏలాంటి అభివృది నోచుకోలేదన్నారు. తార్నాక డివిజన్గా ఇప్పుడిప్పుడే అభివృద్ధికి నోచుకుంటున్న మాణికేశ్వర్నగర్ కు మళ్లీ సీతాఫల్మండి ప్రాంతంలో కలుపడం ద్వారా అభివృద్ధి కుంటుంపడే ప్రమాదం ఉందన్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం.! ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా.

### విద్యా ,ఉపాధి, ఉద్యోగ, గ్రామ మౌలిక వసతులు కల్పిస్తా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతివీధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామాని అత్యంత అద్భుత అభివృద్ధిని చేస్తానని తెలిపారు, సర్పంచ్ అభ్యర్థి ర్యాకల సంతోష - శ్రీనివాస్, పాలకుడిగా కాకుండా గ్రామ సేవకుడిలా మన గ్రామం కోసం పనిచేస్తానని తెలిపారు. నా ఆర్ ఎస్ కె ఫౌండేషన్ నుంచి చేస్తున్న అభివృద్ధి, సేవ కార్యక్రమాలను ఇంతకుమించి కృషి చేస్తానని తెలిపారు. నిజాయితీగా పనిచేస్తా పేద ప్రజలకు అండగా నిలుస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా అందర్నీ కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తానని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తగు నిర్ణయాలు తీసుకొని గ్రామ ప్రజలతో మమేకమై గ్రామాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా లోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని తెలిపారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

# దళిత,గిరిజన,ఆదివాసీలకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం..

### ఆధ్యాత్మిక సన్మార్గాన్ని చూపిన మహనీయుడు పూలాజీ బాబా

### ప్రభుత్వపరంగా కనిపించాల్సిన సదుపాయాలు కల్పిస్తాం

### జగన్నాథ్ పూర్,బోర్నపల్లి బ్రిడ్జికి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు

### మంత్రి అడ్లూరి తొలి సంతకం.. జగన్నాథ్ పూర్ బ్రిడ్జి మంజూరు పైనే..!

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 10

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో నిరుపేదలైన దళిత, గిరిజన, ఆదివాసీలకు మొదటి ప్రాధాన్యం కల్పిస్తుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామం మరాఠా కాలనీలో సద్గురు పూలాజీ బాబా ఆధ్యాత్మిక సత్సంగ్ వార్షిక మహోత్సవ వేడుకలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మరాఠాలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే ఆరాధ్య సద్గురు పూలాజీ బాబా ప్రత్యేక పూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలాజీ బాబా చూపిన ఆధ్యాత్మిక, ధ్యాన సన్మార్గాలు ఎంతో గొప్పవన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలలో బాబా ప్రవచనాలు, బోధనల వల్ల ఎన్నో కుటుంబాలు ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తున్నాయని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఆధ్యాత్మిక సన్మార్గాన్ని చూపిన మహనీయుడని తెలిపారు. వ్యవసాయ, ఇతరేతర పనుల నిమిత్తం బోర్నపల్లి గ్రామానికి వచ్చిన మరాఠాలు మీ కాలనీలో ప్రభుత్వపరంగా కనిపించాల్సిన సదుపాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కల్పిస్తానని అన్నారు. ఆదివాసి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఇంటి నిర్మాణం చేపట్టేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. గోదావరి తీర ప్రాంతంలో ఉన్న బోర్నపల్లి గ్రామంతోపాటు రాయికల్ మండలం అభివృద్ధి చెందుతాదనే సంకల్పంతో బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకురాగా బ్రిడ్జ్ మంజూరు చేశారని బోర్నపల్లి, కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించానని తెలిపారు. బోర్నపల్లి గ్రామానికి అనుబంధ గ్రామమైన జగన్నాథ్ పూర్, బోర్నపల్లి గ్రామాలను కలుపుతూ వంతెన నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి అడ్లూరికి వినతి పత్రం అందించగా బ్రిడ్జ్, రహదారి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరుకు జీ ఓ 207 ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చంద్ర కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, నాయకులు కోడిపెల్లి ఆంజనేయులు, తంగెళ్ల రమేష్, జలపతి,కొయ్యేడి మహిపాల్, లక్ష్మణ్, సత్యం, మోతిరాం, ఆత్మరామ్, రఘునాథ్ పాల్గొన్నారు.

# ఎర్రజెండాతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

### తడకమళ్ళలో మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి ఇంటింటి ప్రచారం



మిర్యాలగూడ డిసెంబర్ 10:- (వార్త మిర్రర్)

ప్రజల కోసం పనిచేసే నాయకులకు ఓటు వేస గెలిపించాలని, ఎర్రజెండాతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. స్థానిక ఎన్నికల సందర్భంగా మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో సిపిఎం బలపరిచిన అభ్యర్థి నగేష్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు, వృద్ధులకు, యువకులకు, రైతులకు నేరుగా కలిసి సిపిఎం పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం ఎర్రజెండాతో సాధ్యమైందని ఆనాడే గ్రామాల అభివృద్ధి కమ్యూనిస్టు పార్టీ నాయకులకు సారధ్యంలో సాగిందని గుర్తు చేశారు. ఎర్రజెండాతోనే గ్రామాల అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమ, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కోసం పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. డబ్బు మద్యం ప్రలోభాలకు గురి కాకుండా నిజమైన, నిజాయితీ గల ప్రజా సేవకులను ఈ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. లక్షలు ఖర్చుపెట్టి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచాక రెట్టింపు సంపాదించుకుంటారన్నారు. కానీ ఎర్రజెండా అభ్యర్థులు అలా కాకుండా కేవలం ప్రజల కోసమే పనిచేస్తారన్నారు. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, డా మల్లు గౌతమ్ రెడ్డి, అభ్యర్థి నగేష్, చౌగాని వెంకన్న, సైదమ్మ, ఎండి.అంజద్, సోమయ్య, సైదులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ లో ఉన్న 70 ఏళ్ల బస్తీల సమస్యలు సీఎం దృష్టికి

### తార్నాక అభివృద్ధికి రూ.25 కోట్ల బడ్జెట్ డిమాండ్- డిప్యూటీ మేయర్, శ్రీలత శోభన్ రెడ్డి




సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 10: ఉస్మానియా యూనివర్సిటీ సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియూసీ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులను యూనివర్సిటీలో ఘనంగా స్వాగతించి వేదికపైకి ఆహ్వానించారు.ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి తార్నాక డివిజన్ ప్రజల తరఫున పలు కీలక సమస్యలపై ముఖ్యమంత్రివర్యులకు సమగ్రంగా వివరించి, వాటి పరిష్కారానికి సంబంధించి విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో గత 70 సంవత్సరాలుగా సుమారు తొమ్మిది బస్తీల్లో వేలాది కుటుంబాలు నివసిస్తూ వస్తున్నాయని తెలిపారు. సుమారు 90 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ బస్తీలు, మౌలిక సదుపాయాల లేమి, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం, యూనివర్సిటీ యాజమాన్యం అవసరమైన సౌకర్యాలను నిలిపివేయడం వంటి కారణాల వల్ల తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో, ఆయా బస్తీల ప్రజలకు శాశ్వత పునరావాసం కల్పించే దిశగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోనే 20 ఎకరాల భూమిని కేటాయించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రివర్యులను వినయపూర్వకంగా కోరారు. ఈ ప్రతిపాదన అమలుతో యూనివర్సిటీ యాజమాన్యానికి సుమారు 70 ఎకరాల భూమి స్వేచ్ఛగా లభిస్తుందని, ఇది పరస్పర ప్రయోజనకరమని తెలిపారు. అదేవిధంగా, గత ఎంపీ ఎన్నికల సందర్భంగా మణికేశ్వర్ నగర్‌లో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ హామీ మేరకు ఆస్పత్రి నిర్మాణ ప్రతిపాదనను తక్షణమే మంజూరు చేయాలని కోరారు.తార్నాక డివిజన్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, పార్కులు తదితర మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.25 కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని ముఖ్యమంత్రివర్యులను విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రివర్యులు, ఈ అంశాలపై వెంటనే వైస్ ఛాన్సలర్‌తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ సిపిఎం పార్టీల బలపరిచి అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటా ప్రచారం



ప్రత్యేక ప్రతినిధి ( వార్త మిర్రర్ ) డిసెంబర్ 10:

భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో కాంగ్రెస్, సిపిఎం పార్టీలు బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాయపురం సురేష్ కత్తెర గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అనాజిపురం గ్రామ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పడిగెల ప్రదీప్ గ్రామ మాజీ సర్పంచ్లు ఏదునూరి మల్లేశం గుణగుంట్ల శ్రీనివాస్ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ సిపిఎం పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మరియు వార్డు మెంబర్ల అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినందున ఇప్పటికే గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నూతన రేషన్ కార్డులో పంపిణీ రేషన్ కార్డులు ఉన్న అందరికీ సన్న బియ్యం రైతులకు రుణమాఫీ రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ గ్రామంలో కూడా హెచ్ఎండిధుల ద్వారా సీసీ రోడ్లు మురికి కాలువలో చెక్ డాం నిర్మాణం అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున కాంగ్రెస్ సిపిఐ పార్టీలు బలపరిచిన అభ్యర్థుల ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది మాజీ ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్ అశోక్ మురళి అశోక్ కృష్ణ శ్రీనివాస్ వెంకటేష్ అబ్దుల్లాపురం వెంకటేష్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధే ధ్యేయంగా మీ ముందుకు వస్తున్న. కట్టెల శైలజ మహేష్



సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 10( వార్త మిర్రర్):

నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామపంచాయతీ పరిధి 11 వ వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్,బీజేపీ పార్టీలు బలపరిచిన కట్టెల శైలజ మహేష్ పోటీలో నిలవడం జరిగింది. వారు మాట్లాడుతూ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు, గ్రామ అభివృద్ధికై శక్తిమేరకు కృషి చేస్తానని తెలిపారు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆయన నిధులనుండి మా యొక్క గ్రామాన్ని, వార్డును అభివృద్ధి పరిచే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. వార్డు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని, నన్ను బలపరిచిన కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు కోరారు. ఈ అవకాశాన్ని కల్పించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సానుభూతిపరులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# దేవరకొండ లో ఘనంగా 11వ గ్రాడ్యుయేషన్ డే

**మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు**





దేవరకొండ డిసెంబర్ 10 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలోని మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) బుధవారం నాడు కళాశాల 11వ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ నల్గొండ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విశిష్ట అతిథి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ, నల్గొండ జి డాక్టర్ డా.జి. ఉపేందర్ రెడ్డి. 2024 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన వివిధ సబ్జెక్టులలో వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా విద్యార్థులకు బంగారు పథకాలు సర్టిఫికెట్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ కళాశాలను అన్ని విధాలుగా అభివృద్ధి వైపు నడిపిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి ని అభినందిస్తూ అడ్మిషన్ పెంచడంలో చేసిన కృషిని కొనియాడుతూ ఇంకా మెరుగైన అభివృద్ధిని సాధించడం కొరకు తగిన సలహాలు సూచనలు అందించారు. అదేవిధంగా విద్యార్థులకు విద్య గురించి విద్య ఆవశ్యకత గురించి ఎంతో విలువైన సమాచారాన్ని సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కొరకు అహర్నిశలు అందరము శ్రమిస్తున్నామని ఇంకా మెరుగైన ఫలితాల కోసం మరింతగా శ్రమిస్తూ ముందుకు సాగుతామని పేర్కొంటూ బంగారు పతకాల ప్రధానోత్సవ కార్యక్రమానికి సహకరించిన కళాశాల సీపీడిసి సభ్యులకి ,గోల్డ్ మెడల్ సభ్యులకు, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులకి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి కోటయ్య అకాడమిక్ కోఆర్డినేటర్ సి లింగమయ్య కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి లింగారెడ్డి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. పృథు ,గోల్డ్ మెడల్ సెక్రటరీ ఎం జె ఎఫ్ లయన్ ధనంజయ సముద్రాల, సి పి డి సి సెక్రెటరీ ఎం జె ఎఫ్ లయన్ డాక్టర్ పి జె శామ్సన్ , పూర్వ విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ ఎం జె ఎఫ్ లయన్ గాజుల రాజేష్, పూర్వ విద్యార్థి సంఘం సెక్రటరీ కేతన బోయిన మల్లికార్జున్, లయన్ మోర భీష్మాచారి, ఇమ్మడి భద్రయ్య పొనుగోటి జనార్దన్ రావు రమావత్ శంకర్ రామవత్ శ్రీను కళాశాల అధ్యాపకులు అధ్యాపక ఇతరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

# నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి లోడే రవి (రఘు)



సంస్థాన్ నారాయణపూర్ ,డిసెంబర్10,( వార్త మిర్రర్): నారాయణపూర్ మండలంలో నిజనగాం గ్రామ పంచాయతీస్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లోడే రవి (రఘు) బుధవారం కార్యకర్తలతో కలిసి ఆరెగూడెం లో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులు తనపై ఉంటాయని రేపు జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నేను ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. జనగాం గ్రామపంచాయతీ ఓటరు మహాశయుల అందరికీ 17వ తారీకు జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో తనకు కేటాయించిన లేడీస్ పర్సు గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి వారిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తనను గెలిపిస్తే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కావాల్సిన నిధులు తీసుకొచ్చి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకయ్య, కుట్ల నరసింహ యాదవ్, షేక్ కైసర్,గడ్డం యాదగిరి,గడ్డం మల్లయ్య,తొలుపునూరి బిక్షపతి, బొల్లెపల్లి బిక్షపతి, పొలగోని వెంకటేశం, శ్రీశైలం,రామక్రిష్ణ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్

# పార్టీలో చేరిన కాంగ్రెస్ నేత ముడుపు సందీప్ రెడ్డి

**బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద రెడ్డి ఆధ్వర్యంలో**

**బిఆర్ఎస్ లో చేరిన ముడుపు సందీప్ రెడ్డి**



ఎల్బీనగర్,10 డిసెంబర్ బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జిహెచ్ఎంసి ఏరియా కమిటీ సభ్యులు, బాలాజీ నగర్ కాలనీలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ ముడుపు సందీప్ రెడ్డి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. బియన్ రెడ్డి నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో తన సొంత గూటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు త్వరలో జరిగే జిహెచ్ఎంసి ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని సుధీర్ రెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం చెందిందని, కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో నమ్మకం లేనందుకే తాను బీఆర్ఎస్ పార్టీలో చేరానని ముడుపు సందీప్ రెడ్డి తెలిపారు. త్వరలో జరిగే జిహెచ్ఎంసి ఎన్నికలలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నాయకత్వంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అన్ని డివిజన్లను కైవసం చేసుకోవడం ఖాయమని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ 35కుటుంబ సభ్యులు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**





మిర్యాలగూడ డిసెంబర్ 10:-( వార్త మిర్రర్)

మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామంలో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆకర్షతులై ప్రజాపాలన కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సర్పంచ్ అభ్యర్థి బొమ్మకంటి కల్పన కిరణ్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో 35 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.అందులో పందిరి జానయ్య, కవిరాజ్, పందిరి వెంకటయ్య, నాగేష్, నారాయణ, లింగస్వామి, దాసు, నాగరాజు, అంజయ్య, లింగస్వామి, రవి, మహేష్, వెంకటయ్య, నాగరాజు, నాగయ్య, క్రాంతి, శ్రీకాంత్, ప్రశాంత్, రమేష్, వెంకన్న, బోర్రయ, బొమ్మకంటి నరసయ్య, శ్రీను, గాదే మధుసూదన్ రెడ్డి, గురువయ్య, గణేశు, సతీష్, లక్ష్మయ్య, రాజు, గ్రామంలో 80మంది కి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోపే ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని అందుకే ప్రతి పేదవాడికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, ఫ్రి బస్సు, అందించింది అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మహిళా ఇందిరమ్మ రాజ్యం అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు, ఇలా అనేక సంక్షేమాలు తీసుకొచ్చింది అని అన్నారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. కావున ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొమ్మకంటి కల్పనను భారీ మెజార్టీతో గెలిపించి ప్రజా ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మారుతి మిన్నారెడ్డి, కాతోజు సతీష్ చారి, సురేందర్, రెడ్డిపాక వంశీ, వద్దే శ్రీనివాస్ రెడ్డి, పాక వెంకటయ్య, పెరుమల మోహన్, పెరమళ్ళ రాంబాబు, సైదులు, సతీష్, వెంకన్న, కొమ్ము ప్రవీను జానయ్య, నాగచారి పాల్గొన్నారు.

# కొండంత భరోసా బెల్లంకొండ నరసింహ

# జనం మెచ్చిన నాయకునికి జన నీరాజనాలు



సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 10( వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన స్థానికంగా ఉంటూ నిత్యం ప్రజా సేవలో పేదల గుండెచప్పుడు, కొండంత భరోసా బెల్లంకొండ నరసింహ గౌడ్, అతను నాయకుడు కాదు, సేవకుడు నిత్యం ప్రజాసేవ కోసం తపనపడే వ్యక్తి పేద ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండాలని దృఢ సంకల్పంతో జనగాం గ్రామంలో నివాసం ఉంటూ ప్రజల కష్ట, సుఖాలలో పాలుపంచుకుంటూ సొంత నిధులతో గ్రామాన్ని అభివృద్ధి, సామాజిక కార్యక్రమాలు, చేస్తూ , ఆదర్శంగా ఉంటూ ఆపద సమయంలో ప్రజలకు కొండంత భరోసాను కల్పిస్తూ జననిరాజనాలు పొందిన జననేత బెల్లంకొండ నరసింహ గౌడ్ జనగాం గ్రామంలో తమకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి గ్రామ సర్పంచిగా బెల్లంకొండ నరసింహ గౌడ్ ఉండాలని, గత ఐదు సంవత్సరాలుగా ప్రజా నాయకుడిగా ప్రజాసేవలో ఉంటూ గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటూ గ్రామంలో పలు అభివృద్ధి, సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. అనేక సేవా కార్యక్రమంలో చేస్తూ పేద ప్రజలకు ఆపద సమయంలో అండగా ఉంటూ ఆర్థిక సాయం చేస్తూ కొండంత భరోసా కల్పిస్తూ ధైర్యం చెప్పే వ్యక్తి బెల్లంకొండ నరసింహ గౌడ్. గ్రామస్తుల మనోగతం గ్రామంలో ఉంటూ ఎల్లవేళల అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతూ పేద ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఆపద సమయంలో ఆదుకుంటున్న నరసింహ గౌడ్ క్రమ సంఖ్య 3, బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో జనగాం, ఆరెగూడెం, కాష గూడెం, పుర్లకుంట ప్రజలు గెలిపించాలని కోరుకుంటున్నారు




# ఎస్‌జీబీల

# రిడెంప్షన్ ధర రూ 12,801

ముంబై, డిసెంబర్ 10: ఆర్బీఐ 2017-18లోని 11వ సిరీస్, 2019-20లోని 1వ సిరీస్ సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ) రిడెంప్షన్ ధరలను బుధవారం ప్రకటించింది. ఈ రెండు సిరీస్‌లకూ యూనిట్‌కు రూ.12,801 గానే నిర్ణయిస్తూ ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. 11వ సిరీస్ బాండ్లు 2017 డిసెంబర్ 11న జారీ అవగా, దానికి తుది రిడెంప్షన్ ధరను ఇచ్చింది. ఇక 1వ సిరీస్ ఎస్‌జీబీల కోసం మాత్రం ముందస్తు రిడెంప్షన్ ధరను పేర్కొన్నది. దీనికి గడువు గురువారమే ఉన్నది.

నయా సెల్టోస్ ఆగయా కియా ఇండి యా.. దేశీయ మార్కెట్‌కు నయా సెల్టోస్‌ను పరిచయం చేసింది. వచ్చే నెల చివరి నుంచి అందుబాటులోకి రానున్న ఈ కారుకోసం ముందస్తు బుకింగ్‌ను ఇప్పటికే ప్రారంభించింది.

# నయా సెల్టోస్ ఆగయా

హైదరాబాద్, డిసెంబర్ 10: కియా ఇండి యా.. దేశీయ మార్కెట్‌కు నయా సెల్టోస్‌ను పరిచయం చేసింది. వచ్చే నెల చివరి నుంచి అందుబాటులోకి రానున్న ఈ కారుకోసం ముందస్తు బుకింగ్‌ను ఇప్పటికే ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ఉన్న కంపెనీ రిటైల్ అవుట్‌లెట్లలో ముందస్తుగా రూ.25 వేలు చెల్లించి బుకింగ్ చేసుకోవాల్సివుంటుందని, ఇలాంటివారికి జనవరి చివరి నుంచి డెలివరీ చేయనున్నట్టు కంపెనీ ఎండీ, సీఈవో గ్వాంగు లీ తెలిపారు. పెట్రోల్, డీజిల్ ఇంజిన్‌తో తయారైన ఈ కారు ధర వచ్చే నెల 2న ప్రకటించనున్నట్టు తెలిపారు. ఈ కారులో ఆటోమేటిక్ స్ట్రీమ్‌లైన్ డోర్ హ్యాండిల్, ఐస్ క్యూబ్ ఎల్ఈడీ ప్రొజెక్షన్ హెడ్‌ల్యాంప్స్, 30 ఇంచుల ఎల్ఈడీ డిస్‌ప్లే, భద్రతా ప్రమాణాలు మెరుగుపర్చడంలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, హిల్-స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ ఫీచర్స్ ఉన్నాయి.

# భారత్‌లో

# యాపిల్ ఐదో స్టోర్.. రేపే ఓపెనింగ్



దిగ్గజ టెక్ కంపెనీ యాపిల్ భారత్‌లో తన కార్యకలాపాలు మరింతగా విస్తరిస్తోంది. ఐ-ఫోన్లు, ఇతర ఉత్పత్తులకు భారత్ బెస్ట్ మార్కెట్‌గా నిలిచిన నేపథ్యంలో ఇండియాలో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోంది. ఇక ఢిల్లీ, ముంబై, బెంగళూరు, పూణెలో రిటైల్ స్టోర్లను తెరిచిన సంస్థ.. ఇప్పుడు మరో స్టోర్‌ను తెరిచేందుకు సిద్ధమైంది. డిసెంబర్ 11న అంటే రేపే నోయిడాలో కొత్త స్టోర్‌ను తెరవబోతోంది. ఇది నోయిడాలో తొలి రిటైల్ స్టోర్ కాగా దేశంలో ఐదోది . నోయిడా సెక్టార్ 18లోని డీఎల్ఎఫ్ మాల్‌లో ఈ కొత్త స్టోర్ లొకేట్ అయ్యిఉంది. ఈ స్టోర్‌లో మొత్తం 80 మంది టీమ్‌మెంబర్స్ ఉంటారు. ఈ స్టోర్‌ను సందర్శించే కస్టమర్లు ఐఫోన్ 17 సిరీస్‌తో సహా కొత్త ఉత్పత్తి శ్రేణిని అన్వేషించవచ్చు. కొత్త ఫీచర్ల గురించి తెలుసుకోవచ్చు. దీని ద్వారా ఐఫోన్, మాక్, యాపిల్ వాచ్, ఐప్యాడ్ వంటి ఇతర యాపిల్ ఉత్పత్తులను కొనుగోలు చేయొచ్చు. కాగా, భారత్‌లో యాపిల్ తన తొలి రిటైల్ స్టోర్‌ను 2023 ఏప్రిల్‌లో ముంబై బీకేసీలో ప్రారంభించిన విషయం తెలిసిందే. భారతదేశంలో ఇదే అతిపెద్ద యాపిల్ స్టోర్. ఆ తర్వాత రెండో స్టోర్‌ను అదే ఏడాది ఢిల్లీ సాకేత్‌లో ఓపెన్ చేసింది. ఈ రెండు స్టోర్ల నుంచి తొలి ఏడాదే సంస్థకు దాదాపు రూ. 800 కోట్ల ఆదాయం వచ్చినట్లు సమాచారం. ఇక ఈ ఏడాది సెప్టెంబర్2వ తేదీన బెంగళూరు ఫీనిక్స్ మాల్‌లో మూడో స్టోర్, అదే నెల 4వ తేదీన పూణెలోని కోరెగావ్ పార్క్‌లో నాలుగో రిటైల్ స్టోర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నాలుగు యాపిల్ రిటైల్ స్టోర్లు ప్రతిరోజూ ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు కస్టమర్లకు సేవలు అందిస్తున్నాయి.